# TELUGU

20480095

20480095

***Maximum Marks: 80***
***Time Allotted: Three Hours***
***Reading Time: Additional Fifteen Minutes***

## Instructions to Candidates

1. You are allowed an **additional fifteen minutes for only** reading the question paper.
2. You must **NOT** start writing during reading time.
3. This question paper has **11 printed pages and one blank page**.
4. It is divided into **two sections: Section A and Section B**.
5. It has **fifteen questions** in all.
6. **Section A** has **three questions.** All questions are compulsory.
7. While attempting **Multiple Choice Questions** in Section A, you are required to **write only ONE option as the answer**.
8. **Section B** has **twelve questions**. You are required to attempt **any four** questions in this section on **any three** out of the four prescribed textbooks.
9. The intended marks for questions are given in brackets [ ].

## Instruction to Supervising Examiner

1. Kindly read **aloud** the Instructions given above to all the candidates present in the examination hall.

SEAL


*© Copyright reserved.*

## SECTION A
## LANGUAGE - 40 MARKS

**Question 1** **[15]**

**Write a composition in approximately 400 words in Telugu on any *one* of the topics given below.**

**ఈ క్రింది వానిలో ఏదేని ఒక అంశముపై సుమారు 400 మాటలలో వ్యాస రచన చేయుము.**

(i) ప్రస్తుత సమాజంలో చలామణి అవుతున్న 'ఆన్ లైన్ వ్యాపారం' ప్రజలకు ఎటువంటి సదుపాయాలు కలుగచేస్తున్నాయో వివరిస్తూ, దాని వల్ల కలిగే అనర్థాలు ఏమైనా ఉంటే ఒక ఉదాహరణ ద్వారా తెలియచేయి.

(ii) దేశాభివృద్ధికి నేటి విద్యార్థుల పాత్ర - దీని ఆధారంగా ఒక వ్యాసము వ్రాస్తూ విద్యార్థులు ఏ విధంగా పాటు పడగలరో విశదీకరించుము.

(iii) ఏదైనా అనుకోని ఆపద ఎదురైనప్పుడు, సమయస్ఫూర్తితో ఆలోచించి బయట పడాలి - ఈ విషయమును వివరిస్తూ ఒక వ్యాసము వ్రాయి.

(iv) 'దొంగ నేస్తం బద్ధ శత్రువు కంటే దారుణం' ఈ వాక్యమును నిరూపిస్తూ ఒక కథను గాని సంఘటనను గాని వ్రాయుము.

(v) నీకు ఇష్టమైన కవి, రచయిత గురించి తెలియజేస్తూ కొన్ని ఉదాహరణలతో, నీకు నచ్చుటకు గల కారణములు తెలియజేయి.

(vi) క్రింద ఇవ్వబడిన విషయములలో ఏదేని ఒక దానిని ఎన్నుకొని మౌలికాంశాలతో కూడిన వివరములు వ్రాయి:

(a) సామాజిక ఉత్సవాలు.

(b) వృద్ధాశ్రమాలు - కారణములు, సమాజంలో రావలసిన మార్పులు.

**Question 2**

**Read the passage given below carefully and answer the questions that follow, using your own words in Telugu.**

**ఈ క్రింది వచనమును జాగ్రత్తగా చదివి దానిని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు నీ సొంత మాటలతో సమాధానము వ్రాయుము.**

అద్భుతమైన కథాకథనం, నీతి సూత్రాలు, రాజనీతి కథలు, హితోపదేశాలు పంచతంత్రం ద్వారా ప్రపంచానికి తెలిసాయి. "పంచతంత్రం" విశ్వ ప్రపంచానికి ఒక సందేశం అనడంలో ఆశ్చర్యం లేదు. బైబిల్ తరువాత అత్యధికంగా ఇతర భాషలలోకి అనువాదమైన గ్రంధము "పంచ తంత్రం". నాటికీ నేటికీ పాఠకులపై ఎప్పటికి చెరిగిపోని ముద్ర వేసింది. ఇందులోని కధా సారాంశం, పక్షుల, జంతువుల చుట్టూ తిరిగే సామాజిక నీతి, గుణాలు, సంధి – ప్రయత్నాలు అద్భుతంగా ఉంటాయి. సంస్కృతంలో విష్ణుశర్మ దాదాపు 2000 సం. పూర్వమే రాసిన ఈ గ్రంధం ఈ నాటికి పండిత పామర జనుల, పాఠకుల ప్రశంసలు అందుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. నీతి కధలను సంపూర్ణంగా గ్రహిస్తూ నిత్య నూతనంగా వ్రాసిన ఏకైక సందేశ మణిహారం "పంచతంత్రం".

ప్రపంచ రచయితల అభిప్రాయాలను ఏకం చేసిన ఘనత పంచతంత్రానికి దక్కుతుంది. భారత దేశ సాహిత్యానికి, విదేశీ సాహిత్యానికీ అనేక తేడాలున్నా, వారు మన సాహిత్యాన్ని ఎక్కువగా అనువాదం చేస్తున్నారు. సాహిత్యం పట్ల మన దేశంలో వన్నె తగ్గినా ఇతర దేశాలవారు భారతదేశ సాహిత్యం పట్ల ఎక్కువ మక్కువను ప్రదర్శించారు. విష్ణుశర్మ పంచతంత్రాన్ని రచించిన తీరు అత్యద్భుతం. పశు పక్షాదుల స్థితిగతులు, సంధి- ఒడంబడికలు ఎంతో గొప్పగా వర్ణించారు.

విజ్ఞానం అంతులేని మహా సముద్రం లాంటిది. దాన్ని పూర్తిగా అకళింపు చేసుకోవడం ఎవరికీ సాధ్యం కాదు. అందువల్ల అందులోని సారాన్ని మాత్రమే గ్రహించి వదిలి వేయాలి. పంచతంత్ర సారాన్ని ఎవరైతే గ్రహిస్తారో అట్టి వారికి ఇంద్రుణ్ణి ఎదుర్కోవలసి వచ్చినా ఓటమి ఉండదని పంచతంత్ర కర్త అభిప్రాయము. క్రొత్త గిన్నె మీద రాయడానికి చెక్కే గీతలు స్థిరముగా ఉంటాయి. అదే విధంగా పిల్లల పై మనసులు పరిశుభ్రముగా ఉన్న గిన్నె వలె విద్యా, విజ్ఞానం వారిలో నాటటానికి అనువుగా ఉంటాయి. పిల్లలకు కధలంటే ఎంతో ఇష్టం. అందువల్లె నీతి శాస్త్రాన్ని, విద్యా వివేకాలను చెప్పడానికి బాల్యం ఒక అర్హతగా విష్ణుశర్మ భావించారు. ఈ గ్రంధం ఒక సంక్షిప్త విజ్ఞాన సర్వస్వం. విశ్వ వ్యాప్తంగా ఈ గ్రంధం అన్ని భాషలలోకి ఆదరించబడి అనువదించబడినది. ఈ గ్రంధకర్తకు ఇంత కన్నా గొప్ప నివాళి ఏముంటుంది. పంచతంత్రంలోని కధలను మార్పులు చేర్పులతో బృహత్కధా మంజరి, కధాసరిత్సాగరాల్లో చేర్చారు. అలాగే ఈ కధలను పోలివున్న సుప్రసిద్ధ రచనలు కొన్ని ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి – అరేబియన్ నైట్స్, గులిస్తాన్ సాదీ మొదలైనవి. పంచతంత్రం క్రీ.పూ. 2 వ శతాబ్దంలో వెలువడినా

అంతకు ముందే ఇందులోని కథలు వ్యాప్తిలో ఉన్నట్లు కొన్ని గ్రంథాల ద్వారా తెలుస్తుంది. దక్షిణ భారతదేశంలో "పంచతంత్రం" అని, ఉత్తర భారతదేశంలో "పంచాఖ్యానం" అని పిలుస్తారు. ఈ గ్రంథము గ్రీకు, హీబ్రూ, లాటిన్, జర్మన్, ఇటాలియన్, పర్షన్, ఫ్రెంచి భాషలలోకి అనువాదాలు చేసుకున్నారు. దూబగుంట నారాయణ కవి 15వ శతాబ్దంలో తెలుగులోనే గాక మరెన్నో భాషల్లో పంచతంత్రాన్ని అనువదించారు. పంచతంత్రంలో చెప్పిన అంశాలు ప్రస్తుతం ప్రపంచ దేశాలకు ఒక కనువిప్పును కల్గిస్తాయి. ఇందులోని కథల సన్నివేశాలు కళ్ళకు కట్టినట్లుగా వర్ణించారు.

పంచతంత్రంలోని మిత్ర లాభం, మిత్ర భేదాలను పరవస్తు చిన్నయ సూరి, సంధి-విగ్రహాలను కందుకూరి వీరేశలింగం, సమగ్ర ఆంధ్ర సాహిత్యాన్ని ఆరుద్ర, తెలుగులోకి అనువాదం చేసిన వారిలో ముఖ్యులు. పంచతంత్రం ప్రపంచానికి ఒక సిద్ధాంతాన్ని అందించింది. ఎంతటి ప్రమాద పరిస్థితుల్లో అయినా సమయస్ఫూర్తితో వ్యవహరించడం ధైర్యవంతుల లక్షణం. పంచతంత్ర కర్త ధైర్యం, సాహసం, గల వారిని ఎంతగా పొగిడాడో, పిరికి వాళ్ళను అంత హీనంగా, అధమునిగా చిత్రీకరించాడు. సోమరిపోతులను కాడిమోసే ఎద్దులతో పోల్చాడు. పంచతంత్రం ఐదు భాగాలు – "మిత్ర లాభం, మిత్ర భేదం, కాకోలూకీయమ్, లబ్ధప్రణాశమ్, అపరిశ్రీ ఇనక్కారకమ్".

నీతి శాస్త్రంలోని సూక్తులన్నిటినీ వర్గీకరించి ఎంతో సులువైన విధంగా అందించాడు. పంచతంత్రంలో రాజనీతి, అతిధి సత్కారం, దాతృత్వ వైభవం, తాగుబోతు లక్షణాలు విపులంగా వివరించాడు. అశ్వ వైద్యం గురించి, కలల గురించి, గంధర్వవేదం (సంగీత శాస్త్రం) గురించి చాలా చక్కగా వర్ణించాడు. ఖగోళ, జ్యోతిష్య, వృక్ష శాస్త్రం సంపూర్ణంగా చెప్పాడు. దీనిని ఆంగ్లంలో ఆర్థర్ రైడర్ అనువదించాడు. పంచతంత్రం విశ్వవ్యాప్తంగా వారి వారి భాషల్లో అనువాదం కావడం పంచ తంత్ర కర్తకే గర్వ కారణము. విశ్వప్రపంచానికి అద్భుత సందేశం - పంచ తంత్రం.

(i) పంచ తంత్ర కర్త ఎవరు? దానిని తెనుగున కనువదించిన వారెవరు? [3]

(ii) పంచ తంత్రం గురించి నీకేమి తెలుసు? అందులో నిబిడీకృతమైన విషయాలేమి? [3]

(iii) ఈ కవికి ప్రపంచ దేశాలన్నీ ఎట్లు నివాళులర్పించుకుంటున్నవి? [3]

(iv) (a) బైబిల్ తరువాత అత్యధికంగా ఇతర భాషలలోకి అనువాదమైన గ్రంథము. [1]

(1) మహాభారతం

(2) పంచతంత్రం

(3) రామాయణం

(4) ఖురాన్

204804800951204804800951204804800951

(b) పంచతంత్రంను ఆంగ్లంలో రచించిన వారు: [1]

(1) బ్రౌన్ దొరగారు

(2) ఆర్థర్ రైడర్

(3) ఆర్థర్ కాటన్

(4) షేక్ స్పియర్

(c) పంచతంత్రంలోని సంధి, విగ్రహాలను తెలుగులోకి అనువాదం చేసిన కవి: [1]

(1) వీరేశలింగం పంతులు

(2) ఆరుద్ర

(3) పరవస్తు చిన్నయ సూరి

(4) విష్ణుశర్మ

(v) (a) ఎంతటి ప్రమాద పరిస్థితుల్లో అయినా సమయస్ఫూర్తితో వ్యవహరించడం ____________ లక్షణం. [1]

(1) పిరికి వారి

(2) ధైర్యవంతుల

(3) గొప్పవారి

(4) సమాజసేవకుల

(b) పంచతంత్రం ప్రముఖంగా ____________ ఆధారంగా రచించబడినది. [1]

(1) పౌరాణిక కధలు

(2) నీతి కధలు

(3) సాంఘీక కధలు

(4) సామాజిక కధలు

(c) ఉత్తర భారతదేశంలో "పంచతంత్రాన్ని" ____________ అని పిలుస్తారు. [1]

(1) గులిస్తాన్ సాదీ

(2) కాకోలూకీయమ్

(3) పంచాఖ్యానం

(4) అరేబియన్ నైట్స్

## Question 3

**(A) Do as directed.**

**నిర్దేశించిన విధంగా జవాబులు వ్రాయండి.**

(i) క్రింది వాక్యమును సరియైన పదములతో పూరించుము. **[1]**

ప్రతి భారతీయుడు దేశ అభివృద్ధికి ______________.

(a) పాటు పడాలి

(b) పాట్లు పడాలి

(c) వెనకడుగు పడాలి

(d) చెట్లు నరకాలి

(ii) క్రింది ఖాళీలను సరియైన శబ్దముతో పూరించండి. **[1]**

గ్రామాలలో ప్రజలు ఎంతో ______________ ఉంటారు.

(a) అసూయతో

(b) ప్రేమ ఆప్యాయతతో

(c) ద్వేషంతో

(d) కలహాలతో

(iii) క్రింద ఇవ్వబడిన వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించి వ్రాయుము. **[1]**

(a) క్రమశిక్షణ నియమ పాలన, ప్రతి విద్యార్థి పాటించలేని లక్షణము.

(b) క్రమశిక్షణ నియమ పాలన, ప్రతి విద్యార్థి పాటించవలసిన లక్షణము.

(c) క్రమశిక్షణ నియమ పాలన ప్రతి విద్యార్థి పాటించకూడని లక్షణము.

(d) క్రమశిక్షణ నియమ పాలన, ప్రతి విద్యార్థి పాటించతగని లక్షణము.

(iv) క్రింద ఇవ్వబడిన వాటిలోతప్పుగా ఇవ్వబడిన వాక్యాన్ని గుర్తించి వ్రాయుము. **[1]**

(a) అడుసు తొక్కనేల చేయి కడుగ నేల.

(b) అందని ద్రాక్ష పుల్లన.

(c) అనువుగాని చోట అధికులమనరాదు.

(d) అనుమానం ప్రాణ సంకటం.

(v) క్రింద ఇవ్వబడిన వాక్యంలో గీత గీయబడిన శబ్దానికి బదులుగా సరైన శబ్దము ఎంచుకొనుము. [1]

'పొరుగింటి పాలకూర రుచి'

(a) తోటకూర

(b) పప్పు

(c) పుల్లకూర

(d) పచ్చడి

**(B) Use the idioms in the sentences as per the instructions given.**
**నిర్దేశించిన విధంగా క్రింద ఇవ్వబడిన జాతీయాలను ప్రయోగించండి.**

(i) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యము వ్రాయండి. [1]

'స్వస్తి పలుకు'

(ii) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యము వ్రాయండి. [1]

'కారాలు మిరియాలు నూరడం'

(iii) క్రింద ఇవ్వబడిన వాక్యంలో ఖాళీలను పూర్తి చేయడానికి సరిపోయే జాతీయాన్ని ఎన్నుకోండి. [1]

ప్రతి తల్లి తన బిడ్డలను ______________ కాపాడుకుంటుంది.

(a) మనస్సులో పెట్టుకొని

(b) కళ్ళలో పెట్టుకొని

(c) కడుపులో పెట్టుకొని

(d) చేతులలో పెట్టుకొని

(iv) క్రింద ఇవ్వబడిన వాక్యానికి సరిపోయే ఒక జాతీయాన్ని ఎన్నుకోండి. [1]

శివాజీ ధైర్యము ______________ అలవాటైంది.

(a) ఉగ్గుపాలతో

(b) కాచిన పాలతో

(c) పాలు మీగడతో

(d) వెన్నతో

2048085
2048085
2048085

(v) క్రింద ఇవ్వబడిన జాతీయానికి సరైన అర్థాన్ని గుర్తించండి. [1]

'అరటి పండు ఒలిచి పెట్టినట్లు'

(a) చాలా కష్టంగా

(b) చాలా సులభంగా

(c) శ్రవణానందంగా

(d) కన్నుకింపుగా

## SECTION B
## LITERATURE - 40 MARKS

*Answer **four** questions from this section on **any three** out of the four prescribed textbooks.*

నీవు చదివిన ఏదేని మూడు పుస్తకాలలో, కనీసము ఒక్కొక్క పుస్తమును నుండి ఒక్కో ప్రశ్నను తప్పని సరిగా గ్రహించి మొత్తము నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము

### గద్య మందారం (GADYA MANDARAM)

**Question 4**

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

"అసలు అవ్వదీ – మాసుబ్బమ్మవ్వదీ – పెద్ద జాతీయ నాయకుడి వుపన్యాస ధోరణి. అయితే అవ్వ తెలివిగా మాట్లాడుతుంది. వోసారి వుపన్యాసాల్లో దేశన్నంతనీ తల దిమ్మెక్కిత్తించే వో పెద్ద మనిషి మా యింటి కొచ్చాడు."

(i) కృష్ణశాస్త్రి గారి ఇతర రచనలు తెలుపుము. [1]

(ii) అవ్వ తప్పిపోయిన విధానాన్ని, నానిగాడు వివరించిన తీరును తెలుపుము. [2]

(iii) ఈ కథలో పొందుపరచిన విషయాలు తెలియచేస్తూ కవి శైలిని వివరించుము. [2]

(iv) అవ్వను, ఆమె మనస్తత్వాన్ని కవి ఏ విధంగా వర్ణించాడు? [5]

**Question 5** [10]

నిగమ శర్మ స్వభావం విశ్లేషిస్తూ, చీమతో అతని సంభాషణ తెలిపి, చతుర్వేది వద్ద చీమ విద్యాభ్యాసం వివరించు.

**Question 6** **[10]**

బ్రౌన్ దొర ఆంగ్ల భాష పునరుద్ధరణకు పద్య కావ్యాలలో మొదట దేనితో ప్రారంభించారు? తరువాత ప్రబంధాలు మొదలైన గ్రంధాలు వెలుగులోకి వచ్చిన వైనం వివరించు.

## పద్య మందారం (PADYA MANDARAM)

**Question 7**

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

> "ఆకాశంబున నుండి శంభునిశిరం బందుండి శీతాద్రి సు
> శ్లోకంబైన హిమాద్రి నుండి భువి భూలోకంబు నందుండి య
> స్తోకాం బోధి పయోధి నుండి పవనాంధోలోకముం జేరె గం
> గాకూలంకష పెక్కు భంగులు వివేక భ్రష్ట సంపాతముల్"

(i) తెలుగులో నీతి శతకమును రచించిన ఏదైనా ఇద్దరి కవుల పేర్లు తెలియజేయి. **[1]**

(ii) పై పద్యము ఏ గ్రంధములోనిది? కవి ఇతర రచనలు వివరించి ఈ పద్యం ఉద్దేశ్యం వివరించుము. **[2]**

(iii) పై పద్య తాత్పర్యము వ్రాయుము. **[2]**

(iv) ఏ విషయము బ్రహ్మ దేవునికి కూడా అసాధ్యమైనది? దుష్టులకు ప్రకృతి సిద్ధముగా వచ్చు లక్షణములేవి? **[5]**

**Question 8** **[10]**

కవి కవితా వస్తువుగా "గబ్బిలం" గా ఎందుకు తీసుకున్నాడో వివరిస్తూ, కవి గురించి వ్రాయుము.

**Question 9** **[10]**

కృష్ణా నది ప్రవాహపు సుందరతను కవి ఏ విధంగా వర్ణించాడో తెలుపుతూ, కృష్ణమ్మ బౌద్ధ మత వ్యాప్తిని ఏ విధంగా చేసిందో వివరించుము.

## వారసత్వం (VARASATVAM)

**Question 10**

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

"సుదర్శనం వెంట భానూ, ఆమె కుమార్తె పద్మ సామానుతో సహా దిగడం చూసి అందరూ ఆశ్చర్య పడ్డారు. అందరికన్నా ఎక్కువ ఆశ్చర్య పడ్డాడు శాస్త్రి. అయితే అతను సంతోషించాడు. మిగిలిన వాళ్ళెవరూ సంతోషించలేదు అంతే తేడా."

(i) సుదర్శనం కష్టాలలో ఉన్న భానును కారులో వెంటబెట్టుకొని వచ్చి ఏమి అభిప్రాయపడ్డాడు? [1]

(ii) సుదర్శనం భానును మొదటి సారి పేరు పెట్టి పిలిచి ఏమన్నాడు? [2]

(iii) సుదర్శనం తన వెంట ఎవరెవరిని ఇంటికి తీసుకెళ్లాడు? [2]

(iv) సుదర్శనం భార్య దుర్గాంబ, భాను రావడాన్ని చూచి ఏమని భావించింది? [5]

**Question 11** [10]

సరస్వతి ఎవరు? ఆమె పాత్ర చిత్రణము చేయుము.

**Question 12** [10]

రామదాసు ఈ నవలలో పూర్తిగా ప్రతినాయక పాత్ర వహించకున్ననూ జీవితాలు అతలాకుతలం మగుటకు కారణభూతమైనాడు – చర్చించుము.

## ధర్మ విజయము (DHARMA VIJAYAM)

**Question 13**

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

"గంధర్వాధిపా! నేను యజ్ఞదీక్షితుడనై యున్న సమయాన దివ్య పురుషులు తామరుగుదెంచుట నా భాగ్య విశేషము. దౌమ్యుల వారి నిర్దేశానుసారము నా యాతిధ్యము నంగీకరించి నన్ను కృతార్థుని చేయవేడెదను..."

(i) ఈ నాటకంలో ఎన్ని అంకములు గలవు. ధర్మరాజు ఏ ఏ పేర్లతో పిలువ బడెను? [1]

(ii) పై మాటలు ఎవరు ఎవరితో ఏసందర్భములో అన్నారు? [2]

(iii) ద్రౌపది పరోక్షముగా ధర్మజుని ఏ విధముగా నిందించింది? [2]

(iv) ధర్మరాజు అజాత శత్రువు (పుట్టని శత్రువు కలవాడు) విశ్లేషించుము. [5]

**Question 14** **[10]**

ధర్మ విజయము నాటకములో సమంగుని పాత్ర విశ్లేషణ చేయుము.

**Question 15** **[10]**

శకుని పాండవులతో వైరము ప్రేరేపించిన విధానము ఎట్టిది?

2048095
2048095
2048095